# శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీసీ రాజారెడ్డి

: వైభవంగా చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి ఉత్సవాలు : అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన బీసీ రాజారెడ్డి

: కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు



**బనగానపల్లె రూరల్, జులై 24, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లాలోని బనగానపల్లె మండలంలో, ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి వేడుకలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు,బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి ఉత్సవాలకు హాజరయ్యారు. ముందుగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి , ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టిడిపి యువ నాయకుడు పివి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు బీసీ రాజారెడ్డి కి ఆలయ మర్యాదలతో, సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ రాజా రెడ్డి శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ చక్రం వద్ద కుంకుమార్చన చేశారు. ఆలయ అర్చకులు బీసీ రాజారెడ్డిని అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి,తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కీ.శే. బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని బీసీ రాజారెడ్డి ప్రారంభించి రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ, యువత రక్తదాన శిబిరాల్లో తప్పక పాల్గొని రక్తదానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచి పలువురికి స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు. రక్తదానం అంటే చాలామందిలో ఎన్నో అపోహలు ఉన్నాయన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఏడాదిలో రెండుసార్లు రక్తదానం చేయడం వల్ల ఎటువంటి నష్టం ఉండదన్నారు. రక్తదానం చేసిన వారిలో పాత రక్తం పోయి కొత్త రక్తం వస్తుంది తప్ప ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఆపద సమయంలో ఎంతోమందికి రక్తం సరఫరా అయ్యేలా చూస్తున్న వారిని అభినందించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి, గర్భిణీ స్త్రీలు తదితర ఎంతో మందికి రక్తం అత్యవసరంగా ఉంటుందని, కావున యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం వల్ల వారి ప్రాణాలను కాపాడిన వారు అవుతారని తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి జయంతి ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తుండడం అభినందనీయం అన్నారు. ఆలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్న వారికి తన వంతు అన్ని విధాల సహకరిస్తానని బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

# సోమప్ప సర్కిల్ పేరు మారదు పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్



**ఎమ్మిగనూరు రూరల్, జూలై 24, ప్రభాతావార్తా :** ఎమ్మిగనూరు పట్టణములో సోమప్ప సర్కిల్ పేరు మార్చుతారని తప్పుడు ప్రచారము నమ్మవద్దు అని ప్రజలకు పట్టణ తెదేపా అధ్యక్షుడు మాచాని మహేష్, చేనేత తెదేపా నాయకుడు దామా నరసింహులు, టౌన్ బ్యాంకు వైస్ చైర్మెన్ నరసప్ప తెలిపారు. గురువారం ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశములో మట్లాలుడుతూ మా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ తెదేపా కార్యాలయము నందు పట్టణములో సోమప్ప సర్కిల్ పేరు మార్చుతారని కోనేరు నాగేంద్ర ప్రాసాద్ తప్పుడు ప్రచారము మనుకోవాలి అని 100 అడుగుల జాతీయ జెండా పెట్టినంత మాత్రాన అయన చేసిన సేవలకు అప్పిటిలోనే పద్మశ్రీ వరిచింది అలాంటి మహానుభావుడు పేరు ఎలా మార్చు తారని అనుకుంటున్నారు.గోలకొండ మీద జెండా పెట్టారు అంత మాత్రాన పేరు మారిందా అని దుయ్యబట్టారు. ఇకనైనా తప్పుడు ప్రచారము మానుకోవాలని తెలిపారు. మీనప్ప, కామర్తి మహేష్, ఈరన్న, బుడగ నాగరాజు, హరి, భీమేష్ పాల్గొన్నారు.

# పెద్దకడబూరు నుండి ఉరుకుందకు పాదయాత్ర



**పెద్దకడబూరు, జూలై 24, ప్రభాతవార్త :** శ్రావణమాసం సందర్భంగా మండల కేంద్రమైన పెద్దకడబూరు నుండి కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి దేవాలయం వరకు గురువారం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి విజయేందర్ రెడ్డి ప్రకాష్ శెట్టి ఆధ్వర్యంలో పెద్దలు పిల్లలు మహిళలు కలిసి దాదాపు 800 మంది దాక పాదయాత్ర చేపట్టి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని వారు విలేకరులకు తెలిపారు. ప్రతి ఏటా శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా అమావాస్య రోజున పెద్దకడబూరు నుండి పాదయాత్ర చేయడం జరుగుతుందని మొదట ఒకరిద్దరితో ప్రారంభమైన ఈ పాదయాత్ర నేడు దాదాపు 800 మంది వరకు వస్తున్నారని భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పాదయాత్ర ద్వారా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశామని తమ గ్రామం పై ఉరుకుంద ఈరన్న స్వామి ఆశీస్సులు నిండుగా ఉండి అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు.

# సమగ్రపంటల యాజమాన్యపద్ధతులపై రైతులకు శిక్షణ



**వెల్దుర్తి, జులై24, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని పుల్లగుమ్మి గ్రామంలో జిల్లావనరుల కేంద్రం,కర్నూలు ఆధ్వర్యంలో వివిధ పంటలపై రైతులకు ఏఓ అక్బర్‌బాష అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్‌లో సాగు చేసిన మొక్కజొన్న, కంది,మిరప, ప్రత్తి,సమగ్రపంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు కర్నూలు ఏడిఏ ఎస్.వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. ప్రత్తిపంటలో గులాబీరంగు పురుగు యొక్క సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి,మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది.రైతులకు వివిధ పంటల సమాచార కరదీపికను పంపిణీ చేశారు.అనంతరం యూరియాను అవసరమైన రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఏడిఏ యస్.వెంకటేశ్వర్లు,ఏఓ శశిధర్‌రెడ్డి,వెల్దుర్తి ఏఓ అక ్బర్‌బాష,రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రవన్‌కుమార్‌రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి జయంతి వేడుకలు



**నందికొట్కూరు, జూలై 24, ప్రభాతవార్త :** కొలిచే వారికి కొంగు బంగారంలా పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి జయంతి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారు జామున నాలుగు గంటలకు సుప్రభాతసేవ,గోమాత పూజ, స్వస్తి పుణ్యాహావాచనము, ఎనిమిది గంటలకు అమ్మవారికి భక్తుచేత పంచామృతాభిషేకం, ఆకుపూజ, కుంకుమ పూజ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మహా మంగళహారతి భక్తులకు తీర్థప్రసాదాలు మధ్యాహ్నం అన్న వితరణ చేశారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గౌరవ అధ్యక్షులు మేకల రామచంద్రుడు, అధ్యక్షులు చింతా రామకృష్ణ,ఉపాధ్యాక్షులు జి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి వీరనాల ప్రసాద్, కోశాధికారి పాణ్యం నాగరాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# చిప్పగిరి మండలం బిజెపి అధ్యక్షులుగా ఏ.గోపాల్

**చిప్పగిరి, జులై24, ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం భారతీయ జనతా పార్టీ మండలం అధ్యక్షులుగా అరుసల్ల గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్ ప్రకటించారు. గురువారం ఆలూరులో పార్టీ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ ఆదేశాల మేరకు చిప్పగిరి మండలం బిజెపి అధ్యక్షులుగా ఏ.గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈనెల 29వ తేదీన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ తొలిసారి కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా ఆలూరు నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వెంకటరాముడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిదానంద, సీనియర్ నాయకులు రవీంద్రరావు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు. చిప్పగిరి మండలం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గోపాల్ ను నేతలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# ఉచిత ఇసుకలో.. అక్రమ..వసూళ్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** లోడు తీసుకుని వెళ్ళిపోతారు. అలా ఇవ్వని వారికి చాలా విచిత్రమైన పరిస్థితులు ఎదురవుతాయి. సీరియల్ నెంబర్లో డబ్బు ఇవ్వని లారీ వెళ్తనే ఇసుక లోడ్ చేసే మిషన్ రిపేరీ వస్తుంది.. అలా కాదంటే భోజనం టైం అవుతుంది... అది కాదంటే ఇంకో కారణముతో వెయిట్ చేయిస్తారు. అప్పటికైనా వారు చెప్పిన డబ్బు చెల్లించకుంటే.. రీచ్ లో అడుగున ఉన్న మట్టిపెడ్డలతో కూడిన ఇసుకను లారీల్లో లోడ్ చేస్తారు. ఇలాంటి పరిస్థితి వస్తే వినియోగదారుడు లోడ్ తీసుకోవడంలో ఇబ్బంది పడతాడు. కావున లారీ యజమానులు తప్పనిసరి పరిస్థితులలో రీచ్ నిర్వాహకులు అడిగిన మొత్తం చెల్లిస్తున్నారు. ఎవరైనా కొద్దిగా గట్టిగా దబాయిస్తే... వారికి నాయకుల నుంచి ఫోన్లో వస్తాయి. అంతా మనదే చూసుకుని వెళ్లాలంటూ స్వీట్ వార్నింగులు వస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో నాయకులు వెనుక నుండి ఇసుక దందా నడిపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని సరి చేసేందుకు ప్రభుత్వ అధికారులు కొందరు వీఆర్ఏలను రీచ్ ల వద్ద డ్యూటీ వేశారు. అయితే వీఆర్ఏలు స్థానిక నాయకులతో పోటీ పడే స్థాయిలో ఉన్నారా... అనే విషయం ఆలోచించవచ్చు. కావున వీఆర్ఏల సైతం నాయకుల అక్రమ దందాలో పదీ పరకా పుచ్చుకొని సైలెంట్ అవుతున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం వర్షాలతో నదిలో ప్రవాహం పెరగడం వలన కొన్ని రీచ్ లలో ఇసుక లోడింగ్ లేదు. అయితే మళ్లీ ప్రవాహం తగ్గగానే ఇసుక లోడింగ్ ప్రారంభం అవుతుంది. మళ్లీ ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ప్రస్తుతానికి సుంకేసుల వద్ద నుంచి ఇసుక రవాణా జరుగుతుంది. అక్కడి తంతు ఇలాగే ఉంది. ఇక రీచ్ లు లేకపోయినా రీచ్ లను నిర్వహిస్తున్న కొన్నిచోట్ల ఇంతకు మించిన దారుణాలు జరుగుతున్నాయి. కర్నూలు నగర శివారులలోని తుంగభద్ర, హంద్రీ నదుల నుంచి ఇసుక అక్రమ రవాణాలో కూడా నాయకుల అండదండలే ఉన్నాయనేది బహిరంగ రహస్యం. ఈ విషయంలో అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకుంటూ... పరిస్థితి చెక్కబడిందని చెబుతున్నారే కానీ పూర్తిగా అక్రమ ఇసుక రవాణాను ఆపలేకపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**వివరణ..:** రీచుల వద్ద అక్రమ వసూళ్లకు సంబంధించి జిల్లా మైనింగ్ అధికారిని ప్రభాతవార్త వివరణ కోరగా... ఆ విషయాలను సరి చేసేందుకు వీఆర్ఏలను అక్కడ ఉంచామన్నారు. అయితే కొన్ని రీచ్ లలో ఇసుక కట్టడానికి కాక ప్లాస్టరింగ్ కొరకు వాడే విధంగా ఉంటుందని చెప్పారు. అయితే ప్లాస్టరింగ్ ఇసుకలో మట్టి రావడం సాధారణమైన విషయమే అన్నారు. అక్రమ వసూళ్ల విషయంలో కొందరు లారీ డ్రైవర్లు, లారీ యజమానులు కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆయన అన్నారు. వినియోగదారుల నుంచి అధిక ధరలు పొందేందుకు ఇలాంటి తప్పుడు మాటలు చెబుతున్నారని ఆయన అన్నారు. కావున వినియోగదారులు వారి పేరు మీద చలానా కట్టి ఇసుక తెప్పించుకుంటే సక్రమంగా ఉంటుందని ఆయన వివరణ ఇచ్చారు.

# రైతులకు తప్పని యూరియా కొరత..

: యూరియా కోసం కేడీసీ ఎంఎస్ గోడన్ దగ్గర రైతులు పడిగాపులు. : ఆర్.బి.కెలలో యూరియా లేకపోవడంతో పట్టణం వైపు రైతన్నలు.



**ఆదోని రూరల్ , జూలై 24, ప్రభాతవార్త :** రైతన్నలకు యూరియా అందించడంలో అధికారులు విఫలం చెందారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేడీసీఎంఎస్ గోడౌన్ దగ్గరకు గ్రామాల నుంచి రైతులు వస్తే గ్రామాలలోనే ఆర్బికే కేంద్రాలలో యూరియా దొరుకుతుంది కదా అని అక్కడ అధికారులు చెబుతున్నారు. ఆర్బిక కేంద్రాల దగ్గరకు వెళ్తే స్టాక్ లేదు అయిపోయిందని అగ్రికల్చర్ అసిస్టెంట్ చెప్తున్నారు. ఇటువైపు అటువైపు తిరుగుతూ రైతన్నలు మాత్రం యూరియా కోసం తంటాలు పడాల్సిన దుస్థితి ఏర్పడింది. పోనీ మార్కెట్లో కొనుగోలు చేద్దామంటే కొన్ని దుకాణాలలో లింకులు ముడి పెడుతూ.. మరికొన్ని దుకాణాలలో యూరియా లేదంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మరికొన్ని ఎరుల దుకాణం యజమానులు లోగుట్టుగా అమ్ముకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. కేడి సి ఎం ఎస్ గోడౌన్లో అక్కడ అధికారులను యూరియా కోసం సంపాదిస్తే ఇప్పుడు ఇక్కడ యూరియా లేదు ఆర్.బి కేంద్రాల్లో మాత్రమే అందజేస్తున్నారని రైతులకు సమాధానమిచ్చారు. డివిజన్ కేంద్రమైన ఆదోనిలో ఎడిసిఎంఎస్ గోడౌన్లో యూరియా ఎరువులు దొరకకపోవడం సిగ్గుచేటని రైతులు వాపోతున్నారు. :యూరియా కోసం ఇక్కట్లు తప్పడం లేదు. ఆర్బికే కేంద్రాల్లో యూరియా లేకపోవడంతో కేడి సీఎంఎస్ గోడౌన్ దగ్గరకొస్తే ఇక్కడ కూడా దొరకకపోవడం ఏంటని చిన్న గుడ్ సాబ్ సంబగల్ గ్రామరైతు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు.

# దారుణంగా తయారైన రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలి..!



**పెద్దకడబూరు, జూలై 24, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు కమిటీ నుండి పెద్దకడబూరు మండల పరిధిలో కంభలదిన్నె వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని యూటీఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దావీదు,జిల్లా కార్యదర్శులు గుమ్మల బాబు,కౌలన్న రాష్ట్ర కౌన్సిలర్ యల్లప్ప డిమాండ్ చేశారు. గురువారం వారు ఎమ్మిగనూరు ఆర్ అండ్ బి ఆఫీసు నందు దీని నాగరాజు గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేకరులతో పెద్దకడబూరు, మంత్రాలయం కోసిగి,కౌతాళం మండలాల్లో పనిచేసే చాలా మంది ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ఈ రోడ్డుపై స్కూటర్ పైన బస్సు,ఆటోలలో ప్రయాణిస్తూ ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి విధులు నిర్వర్తిస్తున్నారన్నారు.రోడ్డు పూర్తిగా గుంతల మయమై, అధ్వాన్నంగా ఉండడం వలన స్కూటర్ పై వెళ్లే ఉపాధ్యాయులు అదుపుతప్పి కింద పడి,ప్రమాదాలకు గురి అవుతున్నారని తెలిపారు.అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులు ఈ రోడ్డుపై ప్రయాణించడం వలన తీవ్రమైన బ్యాక్ పెయిన్ తో బాధపడుతున్నారన్నారు.కేవలం 12 కిలోమీటర్ల ప్రయాణానికి 45 నిమిషాల సమయం పడుతుందని,గర్భిణీ స్త్రీలు అలాగే సాధారణ ప్రజానికం, విద్యార్థులు ఈ రోడ్డుపై రోజు ప్రయాణించడానికి తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారన్నారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి దర్శనానికి వెళ్లాలంటే తప్పనిసరిగా ఈ రోడ్డు ద్వారానే వెళ్లాలని ముఖ్యంగా శ్రావణమాసం నందు జిల్లా నలుమూలల నుండి సుమారు 5 లక్షల మంది ఈ రోడ్డు పై ప్రయాణం చేస్తారని అన్ని వర్గాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మానవత దృక్పథంతో రోడ్డు పనులను తక్షణమే చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్రి రాజు, లక్ష్మన్న, శివకుమార్, చంద్రపాల్, సుధాకర్, శాంతన్న, మల్లారి నాగరాజు, శాంతిరాజు, శంకరయ్య, రమేష్, నరసింహ, వెంకటేష్, ఫయాజ్, పఠాన్, రవికుమార్ పాల్గొన్నారు.

# రైతును చైతన్య కంపెనీ బెదిరింపులు..!



**చిప్పగిరి, జూలై, 24, ప్రభాతవార్త :** చైతన్య కంపెనీ యాజమాన్యం దళిత రైతు నెట్టికల్లు అనుమతి లేకుండా దళితుడులే ఏం చేస్తాడు అనే ధీమాతో పంట పొలంలో కాలువలు తీసిన సంఘటన మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో చోటుచేసుకుంది. సర్వేనెంబర్ 392/బి లో తనకున్న పొలంలో చైతన్య కంపెనీ వాళ్ళు తనకు తెలియకుండా దౌర్జన్యంగా కాలువలు తీసి బెదిరిస్తున్నారని ఇష్టం వచ్చిన వాళ్లకు చెప్పుకుంటూ కులంతో దూషిస్తున్నట్లు దళిత రైతు నెట్టకల్లు గురువారం చిప్పగిరిలో విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఈ సందర్భంగా దళిత రైతు నెట్టే కల్లు మాట్లాడుతూ చైతన్య గ్రూప్ ఆఫ్ కంపెనీ వాళ్ల తన పొలంలో కాలువలు తీసినందుకు పంట పొలాల్లో తనకు తెలియకుండా ఎలా తీశారని అడగగా కులం పేరుతో దూషిస్తూ దుర్భాషలాడాలని నెట్టికల్లు లిఖితపూర్వకమైన ఫిర్యాదును తాసిల్దార్ కు కూడా ఫిర్యాదును చేసినట్లు పేర్కొన్నారు. తనకున్న పొలంలో కుటుంబ పోషణ కరువై రెండు సంవత్సరాల నుండి సాగు చేయలేదని దీంతో అదునుగా భావించి తన పొలంలో దౌర్జన్యంగా దళితుడు ఏం చేస్తాడనే ధీమాతో ఎవరికైనా చెప్పుకో ఏమైనా చేసుకో అంటూ చైతన్య గ్రూప్ కంపెనీ యాజమాన్యం బెదిరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తాము చైతన్య కంపెనీ బెదిరింపులకు ఆత్మహత్య చేసుకుంటామని విలేకరులతో వాపోయారు. సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని, దళిత జాతికి చెందిన తన కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..!



**ఆలూరు రూరల్ , జూలై, 24, ప్రభాతవార్త :** సిపిఐ నాయకులు విశాలాంధ్ర ఆలూరు కర్నూలు జిల్లా సిపిఐ 24వ జిల్లా మహాసభలు కర్నూలు పట్టణంలో ఆగస్టు 9,10,11తేదీన జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. మహాసభను విజయవంతం చేసేందుకు ఆలూరు మండలంలోని కార్మిక కర్షక ప్రజల తరలిరావాలని వాల్ పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ భారతదేశంలో శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ కే దక్కుతుందని, దేశంలో అణగారిన పీడిత కార్మిక కర్షక ప్రజలకు వెన్నుదన్నుగా ఉంటూ వారి సమస్యలపై అలుపెరిగిన ఉద్యమాలు నిర్వహించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీయని కొనియాడారు. అత్యంత వెనుకబడిన ప్రాంతమైనటువంటి ఆలూరు నియోజకవర్గంలో వేదావతి ప్రాజెక్టును పూర్తిచేయాలని అదేవిధంగా జింకల పార్కును, నగర్ డోన్ రిజర్వాయర్ పూర్తిచేయాలని, జిల్లాలో అనేక సమస్యలు నెలకొన్నప్పటికీ జిల్లాపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుంది ఆర్డీఎస్ కుడి కాలువ గుండ్రేవుల ప్రాజెక్టు, జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలు గానీ ఇన్చార్జిలు కానీ నిర్లక్ష్యం వహిస్తున్నారు. అదేవిధంగా 2018 సంవత్సరంలో హత్తి బెళగల్ గ్రామంలో క్వారీ పేలి 10 మంది కూలీలు మృతి జరిగింది. ప్రభుత్వం మరి రీఓపెనింగ్ చేయమని జీవోలు ఇవ్వడం ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతూ క్వారీని తక్షణమే రద్దుచెయ్యాలని, లేని పక్షంలో సిపిఐ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. భూపేష్, సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, సహాయ కార్యదర్శి ఎస్.ఎస్. బాషా, ఏఐటియుసి తాలూకా కార్యదర్శి రంగన్న, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు చంద్రకాంత్ రెడ్డి, చాపల గోపాల్, సిద్దేశ్వర కాలనీ కార్యదర్శి సిద్ధిలింగ, హులగుంద మండలం సిపిఐ కార్యదర్శి మారెప్ప, పెద్దహోతూరు కార్యదర్శి రాముడు, రాజు, హమలి సంఘం నాయకులు శివ, గోవిందప్ప, నరసింహులు, దూలయ్య, గోవిందు, తిమ్మప్ప, సిద్ధంపల్లి రామంజి, పాల్గొన్నారు.

# పట్టణంలో విచ్చలవిడిగా అమ్మకాలు..!

: అరికట్టడంలో పోలీసు అధికారులు విఫలం.



**ఆదోని, జులై 24, ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలో మద్యం ఏరులై పారుతోంది. ప్రతి వీధి చివర, ఇంటి ప్రక్కన ఎక్కడ చూసినా మద్యం బెల్టు దుకాణాలు దర్శనమిస్తున్నాయి, మరియు మద్యం కావాలని ఫోన్ కొడితే డోర్ డెలివరీ చేస్తున్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెల్టు షాపు కనపడితే తాట తీస్తాం అంటున్నారు మరి అధికారులు నిద్రపోతున్నారా అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయినాథ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమక్షంలో మాట్లాడుతూ పట్టణంలో బెల్టు దుకాణాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తకుండా ప్రేక్షక పాత్ర వహిస్తుండడంపై పుర ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఆదోని శాసనసభ్యులు అవినీతిపై అక్రమాలపై ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప చిత్తశుద్ధి కనపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్టు షాపుల యాజమానుల వద్ద నుంచి భారీగా చేతులు తడుపుకుంటూ ఉన్నారని వినికిడి. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాం అని అన్నారు. మాజీ మునిసిపల్ కౌన్సిలర్ దిలీప్ దోక, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి రావు, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి రాష్ట్ర నాయకులు శ్రీనాథ్ పాల్గొన్నారు.

# పేదరిక కుటుంబాలను గుర్తించండి..

– ఎంపీడీఓ జ్యోతి

**దేవనకొండ, జూలై24, ప్రభాతవార్త;** గ్రామాల్లో పేదరిక కుటుంబాలను గుర్తించి బంగారు కుటుంబాలుగా మార్చేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని ఎంపీడీఓ జ్యోతి సూచించారు. ఈ మేరకు గురువారం మండలంలోని పొట్లపాడు, కుంకనూరు, కొత్తపేట, కరిడికొండ గ్రామ పంచాయతీల్లో పబ్లిక్ ప్రయివేట్ పీపులల్‌పార్టిసిపేట్ (పీ4) గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని పేద కుటుంబాలను గుర్తించి వారిని ఆర్థికంగా చేయూతనందించేందుకు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం ఎంతో సదుద్దేశ్యంతో పీ4 కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఎన్ఆర్ఐ, ప్రభుత్వ ఉద్యోగులను గుర్తించి వారి ద్వారా పేదరిక కుటుంబాలకు సాయం అందేలా చూడాలన్నారు. ప్రతిఒక్క అధికారి బాధ్యతగా తీసుకుని పేదరిక కుటుంబాలను గుర్తించాలన్నారు. పొట్లపాడు సర్పంచ్ సోమశేఖర్‌రెడ్డి, కుంకనూరు సర్పంచ్ ఈరమ్మ, పంచాయతీ కార్యదర్శి పి.శివశంకర్‌సింగ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ మృతదేహం కుటుంబ సభ్యులకు అప్పగింత



**మంత్రాలయం, జూలై24, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని తుంగభద్ర నదిలో బుధవారం ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించిన విషయం విధితమే. ఈ విషయంపై పత్రికల్లో ప్రచురితమయ్యింది. మృతిచెందిన సదరు మహిళ బెంగళూరు పట్టణానికి చెందిన మంగళమ్మగా పోలీసులు గుర్తించారు. ఈ మహిళ కుమారుడైన రాఘవేంద్ర, కుటుంబ సభ్యులకు మహిళ మృతదేహాన్ని ఎస్ఐ శివాంజిల్ ఆధ్వర్యంలో అప్పగించారు. అంతకముందు మహిళ శవానికి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

– గ్రామాల్లో పర్యటిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు



**అవుకు రూరల్, జూలై 24, ప్రభాతవార్తః** బనగానపల్లె నియోజకవర్గంలో సంజామల మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని బనగానపల్లె నియోజకవర్గ ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ మధుసూధన్, ఏఈ హారిష్‌లు పేర్కొన్నారు. గురువారం సంజామల మండలంలోని ముదిగేడు, ముక్కమల్ల, ఆకుమల్ల, కానాల, ఎగ్గొని,ముచ్చలపురి తదితర గ్రామాల్లో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులుపర్యటించి నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుంది, ఈమేరకు ముదిగేడు గ్రామంలో పైపులైన్ లీకేజి ఉండడంతో వాటిని సరిచేయడం జరిగింది. సంజామల మండలంలో తాగునీటి సమస్య ఉంటే నేరుగా తమకు తెలపాలని ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ మధుసూధన్, సంజామల మండలం ఏఈ హారిష్‌లు తెలిపారు.

# ఎర్రగుడిలో 5 మందిపై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, జూలై 24, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామానికి చెందిన రాంమోహన్‌రెడ్డి మరియు వెంకటేశ్వర్‌రెడ్డి ఇళ్లు పక్క పక్కనే ఉండి ఇద్దరి మధ్య మనస్పర్థలు ఉండేవి. ఈవిషయంలో గత 23వ తేది సాయంత్రం సమయంలో వెంకటేశ్వర్‌రెడ్డి రాంమోహన్‌రెడ్డిని ముళ్లకట్టెతో కొట్టి రక్తగాయాలు కలుగజేసి మరియు వెంకటేశ్వర్‌రెడ్డి, అతని అనుచరులు నలుగురు కలిసి రాంమోహన్‌రెడ్డిని చంపుతామని బెదిరించారని రాంమోహన్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర్‌రెడ్డి మరో నలుగురిపై కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నట్లు కొలిమిగుండ్ల సిఐ ఎం రమేష్‌బాబు తెలిపారు.

# పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ పై.. నిర్లక్ష్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కాలువ ప్రధాన ఉద్దేశ్యాలివి. ఆ తర్వాత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో 2005 సెప్టెంబర్ లో జి.ఓ నెంబర్ 170 ని తీసుకవచ్చింది. ఈ జి.ఓ ప్రకారం గతంలో ఉన్న 4 తూములకు అదనంగా మరో 7 తూములు ఏర్పాటు చేయాలని ఉద్దేశించారు. తద్వార 15 వేల నుండి 40 వెల క్యూసెక్కుల వరద తరలించేందుకు ప్లాన్ చేశారు. ఈ తూముల ఏర్పాటు పై తెలంగాణా, ఆంధ్రా ప్రాంతాల నుండి వ్యతిరేకత వ్యక్తం అయినప్పటికి వై.ఎస్ . రాజశేఖరరెడ్డి కొత్తగా 7 తూములు ఏర్పాటు చేశారు. ధీంతో గత 20ఏళ్లలో నిర్మాణంలో ఉంది పూర్తయిన ప్రాజెక్టులకు నీరివ్వటానికి మార్గం సుగమం అయ్యింది. ప్రస్తుతం రోజుకు 40 వేల క్యూసెక్కుల వరద నీటిని తరలిస్తు 30 రోజుల్లో 102 టి.ఎం.సిలు తీసుకోవడం జరుగుతుంది. శ్రీశైలం జలాశయంలో 880 అడుగుల నీటి నిలువ ఉన్నప్పుడే రోజుకు 40 క్యూసెక్కుల నీరు డ్రా చేసే వీలుంటుంది. 854 అడుగులు నీరున్నప్పుడు రోజుకు 3 వేల క్యూసెక్కులే తీసుకోవాటానికి అవకాశం ఉంది . వరద నీరు పుష్కలంగా ఉన్నప్పుడే ఈ రెగ్యులేటర్ల నీరు తరలించి మన ప్రాజెక్టులకు నీరు వస్తుంది. లేకపోతే సాగునీటి, తాగునీటి అవసరాలు తీరె పరిస్థితి ఉండదు. అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలి. మరమ్మత్తు పనులు సకాలంలో చేపట్టాలి.

# వెల్దుర్తికి చేరిన పుట్టపర్తి సాయిబాబా ప్రేమ ప్రవాహిని రథయాత్ర

**- రథయాత్రకు స్వాగతం పలికిన వెల్దుర్తి సత్యసాయి భజన మండలి, నాయకులు, ఆర్యవైశ్యులు..**

**వెల్దుర్తి, జూలై24; ప్రభాతవార్త :** పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా విశ్వశాంతికై తలపెట్టిన శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర (రథోత్సవం) మండల కేంద్రమైన వెల్దుర్తికి చేరింది. స్థానిక బాలికల ఉన్నతపాఠశాల వద్దకు ఆ రథయాత్ర చేరుకోగానే వెల్దుర్తి సత్యసాయి భజన మండలి అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు,తెదేపా నాయకులు, ఆర్యవైశ్యసంఘం నాయకులు, సాయిబాబా భక్తులు సాదరంగా ఆహ్వానించారు. రథోత్సవంలో ఉన్న సాయిబాబా చిత్రపటానికి, పాదాలకు సాయి ప్రసాద్, తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, సొసైటీ ఛైర్మెన్



బొమ్మన రమాకాంత్‌రెడ్డి, సత్యసాయి భజన మండలి సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాలు చేశారు. స్వామి వారి హారతి అందుకున్నారు. ఈ రథోత్సవ యాత్రకు పట్టణంలోని శ్రీ సత్యసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థినీలు తెలుగు సంప్రదాయాలతో కలశాలతో స్వాగతం పలికారు.శ్రీ విద్యానికేతన్, శ్రీశారదవిదా ్యనికేతన్, శ్రీ సత్యసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్, పద్మ విద్యావికాస్ పాఠశాలల నిర్వాహకులు రమణా చలం, జలప్రతాప్. కాత్యాయిని, రమణ యాదవ్, గఫూర్, బడేసాహెబ్, విద్యార్థులు స్వాగతం పలికి, ర్యాలీలో పాల్గొన్నారు. పాతబస్టాండ్ మీదుగా పట్టణ పురవీధుల్లో తిరుగుతూ జాతీయరహదారికి చేరు కొని ఎమ్మిగనూరుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ రథ యాత్రలో సత్యసాయిబాబాపై భక్తిగీతాలతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు శ్రీ భగవాన్ పుట్టపర్తి సత్యసాయిబాబా ట్రస్ట్ సభ్యులు, తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, సొసైటీ ఛైర్మెన్ బొమ్మన రమాకాంత్‌రెడ్డి, బాలి కల హైస్కూల్ హెచ్‌ఎం చంద్రా వతి, వెల్దుర్తి మండల సత్యసాయిబాబా భజనమండలి సభ్యులు సురేష్‌యాదవ్, తిరివీధి కిశోర్, ఒంగోలుసాయి, ప్రకాష్, జలప్రతాప్, రమణాచలం, హరినాథ్, కాంట్రాక్టర్ యం.యల్ల నాగిరెడ్డి, వెంకట నాయుడు, హనుమాన్ విగ్రహ వ్యవస్థాపకులు రామాంజనేయులు, ఎస్‌ఎస్‌ఆర్. రాజు, సుధాకర్, అమ్మవారిశాల శీను పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో డెంగ్యూ నివారణ

**చాగలమర్రి, జూలై 24, ప్రభాతవార్తః**



ప్రజల సహకారంతో డెంగ్యూ నివారణ చేపడతామని ఆళ్లగడ్డ సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని చిన్నబోధనం గ్రామంలోజాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టి ప్రజలకు డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనకల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి వృధాను అరికట్టడం వల్ల దోమలు నివారించవచ్చని తెలిపారు. ప్రజలు జ్వరాల భారీనపడకుండా అప్రమత్తంగాఉండాలని ఏ చిన్న సమస్య వచ్చినా ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు పాటిస్తు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం ఇంటింటి పీ-4 సర్వేను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి గాయత్రి, ఎఎన్‌ఎం పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ మనోహర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆహారంతో పాటు జీవనశైలి కూడ మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది

**కర్నూలు విద్య, జూలై 24, ప్రభాతవార్తః**



ఆరోగ్యంతో పాటు జీవనశైలి కూడ మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందన్న విషయం ప్రతిఒక్కరు గుర్తించాలని రాయలసీమ యూనివర్సిటి వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరావు పేర్కొన్నారు. యూనివర్శిటి ఎన్‌ఎస్‌ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వర్సిటి సెనెట్ హాల్‌లో నిర్వహించిన మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి మెడికల్ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మెడికల్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు సేవాధృక్పదంతో వర్శిటి మెడికల్ క్యాంపు నిర్వహణకు ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇంటర్నెట్‌లో ఎంత సమాచారం అందుబాటులో ఉన్నప్పటికి నిపుణులైన వైద్యుల ద్వారానే మంచి వైద్యాన్ని అందుకోగలమని వర్సిటి రిజిష్టార్ డాక్టర్ విజయ్‌కుమార్‌నాయుడు అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరయిన వారికి మెడికల్ నిపుణులు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి తగిన సూచనలు సలహాలు అందజేశారు. వర్సిటి ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ బివి కొండారెడ్డి, కో ఆర్డినేటర్ శేషనాయుడుతో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరీ అమ్మవారి జన్మ దిన వేడుకలు

**కోవెలకుంట్ల, జూలై 24, ప్రభాతవార్త :**



అషాడమాసము అమావాష్య పర్వదినము చౌడేశ్వరీ అమ్మవారి జన్మదినము కావడముతో కోవెలకుంట్లలో ఉన్న చౌడేశ్వరీ గుడి నందు ఘనంగా పూజలు చేశారు. అమ్మవారిక పెద్దఎత్తున మహిళలు బోనాలు పట్టు చీరలో భక్తులు సమర్పించుకున్నారు. అమ్మవారిని అలంకరించి విశేష పూజలు చేశారు. తెలుగు దేశం పార్టి సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ యాడు ఛైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడతాం

**- లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు,**

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జీవనజ్యోతి అనాథాశ్రమంలో నిత్యావసర సరుకుల అందజేత**

**ఆదోనిటౌన్, జూలై24, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని జీవనజ్యోతి అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు బియ్యం, కంది బేడలు, వంటనూనె, బెల్లం తదితర నిత్యావసర సరుకులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు, క్లబ్ అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్‌గుప్తా మాట్లాడుతూ సాటివారికి సాయపడేందుకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. వృద్ధుల సంక్షేమానికి పాటుపడతామన్నారు. అలాగే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్యశిబిరాలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. లయన్స్ క్లబ్ కోశాధికారి వనపరాజు, విశిష్ట సభ్యులు గోవిందరాజమూర్తి, ఓంప్రకాష్, నీలమోహన్ పాల్గొన్నారు.

## చెత్తకేంద్రం.. నిరుపయోగం..

**- పడిపోయిన న్యాడప్ తొట్లు**

**కొత్తపల్లె, జూలై 24, ప్రభాతవార్తః**



స్వచ్ఛభారత్ లక్ష్యం క్షేత్రస్థాయిలో నీరుగారిపోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పల్లెలు పరిశుభ్రంగా ఉండడంతో పాటు వ్యర్థాలతో పంచాయితీలకు సంపద సృష్టించాలన్న ప్రభుత్వ ఆశయం అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ముందుకు సాగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యర్థాల సేకరణ నిర్వహణకు ఉద్దేశించిన చెత్త సంపద కేంద్రాలు అనేకచోట్ల నిరుపయోగంగా దర్శనం ఇస్తున్నాయి. కొన్నిచోట్ల నిర్మాణం జరగలేదు. మండలపరిధిలోని దుద్యాల గ్రామంలో చెత్త కేంద్రం నిరుపయోగంగా మారింది. నిర్వాహణ పట్టించుకోకపోవడంతో న్యాడప్ తొట్ల గోడలు కూలిపోయాయి. షేడ్ పైకప్పు రేకులు చేచిపోయాయి. అధికారులు ఇప్పటికైనా పట్టించుకోకపోతే చెత్త కేంద్ర నిర్మాణం పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉంది.

## స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

**ఆత్మకూరు, జూలై24, ప్రభాతవార్త :**



స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, అధ్యక్షులు రజాక్‌లు అన్నారు. పట్టణంలోని సుదర్శనవర్మ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేదింపులు ఆపాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు తిరిగి ప్రారంభించాలన్నారు. భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను కారు చవుకగా కార్పోరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందన్నారు. దేశంలో లక్షలాదిగా ఉన్న అంగన్‌వాడి, ఆశా, మధ్యాహ్న బోజన, స్కావెంజర్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. సిఐటియు నాయకులు రణదీర్, సురేంద్ర, రావుఫ్, తిమయ్య, మంజుల, ప్రభావతి, బేగం, శాంతకుమారి, పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు



**వెలుగోడు, జూలై24, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలోని శ్రీ చౌడేశ్వరీ దేవి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలయంలో ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్య హవాచనము, పంచామృత అభిషేకం, అష్టోత్తర శతరనామావళి, దేవి ఖడ్గమాలతో కుంకుమార్చన తదతర కార్యక్రమాలను పూజారి నిర్వహించారు. అనంతరం 11:30 గంటలకు పల్లకితో దేవాలయ ప్రదక్షిణ కార్యక్రమముగా ఉత్సవం నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు నీలం రామయ్య, యాదాటి రవీంద్రుడు, నూలు వెంకటయ్య, పోతుగంటి శేషయ్యలు మాట్లాడుతూ జయంతి వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా చౌడేశ్వరీ జయంతి ఉత్సవాలు



**కొత్తపల్లె, జూలై 24, ప్రభాతవార్తః** మండల కేంద్రం కొత్తపల్లె గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవాలయంలో చౌడేశ్వరీదేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన,పుష్పార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలో మహిళలు, పిల్లలు పెద్దలు అమ్మవారికి కాయకర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తొగట వీరసేవా సంఘం, గ్రామ ప్రజలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందకపోవడంతో ఆందోళన

**: సకాలంలో యూరియా ఇవ్వాలనీ సిపిఎం ధర్నా**

**పగిడ్యాల, జూలై 24, ప్రభాతవార్త :**



రైతులకు యూరియా సకాలంలో అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రజాప్రతినిధులు రైతులు ఆందోళన చెందవద్దని యూరియా అందజేస్తామనీ ప్రకటిస్తున్నారు. అయితే యూరియా మాత్రం అందడంలేదనీ రైతులు మొరపెట్టుకున్నా సంబంధితాధకారులు కానీ, ప్రజాప్రతినిదుల మాటలకు ఆచరణకూ ఏమాత్రం పొంతనలేదనీ అసలు సమస్యను పట్టించుకోవడంలేదవనీ మండల కేంద్రమైన పగిడ్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద గురువారం సిపిఎం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. మండల సిపిఎం కన్వీనర్ పిపక్కీర్‌సాహెబ్ మాట్లాడుతూ రైతులకు యూరియా అందక ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే కారువయ్యాన్నారు.రైతుల సంక్షేమం తమలక్ష్యమనీ కూటమి ప్రభత్వం ప్రకటనలు గుప్పిస్తుంది తప్పా అచణలోమాత్రంశూన్యమన్నారు. పాసపుస్తకం, ఆథార్‌కార్డు ఇవ్వాలనీ ఎకరాకు ఒక యూరియా సంచి మాత్రమే అందజేస్తామీన సొసైటీ సిఈఓ తెలిపారనీ, అయితే రాజకీయ పలుకుబడి కలిగిన మోతుబారి రైతులకు మీత్రం పాసుపుస్తకం, ఆథారు కార్డు లేకపోయినా 10 నుండి 2సంచులు అందజేస్తున్నారనీ, సన్న చిన్న కారు రైతులకు మాత్రం యూరియా అందజేయకపోవడం విచాకరమన్నారు. సొసైటీ అధ్యక్షుడు రైతులను సమదృష్టితో చూసి యూరియా అందజేయవలసిన బాధ్యత విస్మరించి సొసైటీలో కూర్చోని తమకు అనుకూలమైనవారికి మాత్రం అవసరమైన యూరియా సంచులు అందజేస్తున్నారనీ రైతులు తమ దృష్టికి తెచ్చారన్నారు. సొసైటీలో యూరియా అందకపోవడంతో ప్రైవేటు ఎరువుల షాపులను ఆశ్రయించగా అధికధరలకు అమ్ముడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. " మూల్గేనక్కపై తాటికాయ పడ్డ " చందంగా రైతుల పరిస్థితి నెలకొందనీ అన్నారు. ఇప్పటికైనా యూరియా రైతులకు అందజేయాలనీ లేనిచో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామనీ సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్, నాయకురాలు గందం ఉశేనమ్మ హెచ్చరించారు. దర్నాలో రైతులు జగదీశ్వరెడ్డి, చిన్న శేషన్న, బాలస్వామి, పెద్ద నాగన్న, బాల లింగస్వామి, వెంకట్, రాముడు, నరసింహులు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

**నందికొట్కూరు, జూలై 24, ప్రభాతవార్త :**



పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ఆగష్టు4 నుండి 6వ తేదీ వరకు నంద్యాలలో జరుగు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కె.బాస్కర్ పిలుపు నిచ్చారు. గురువారం స్తానిక సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానలపై చర్చించి భవిషత్తు కార్యచరణ రూపొంధిచడం కోసం నంద్యాల జెకె పంక్షన్ హాల్ నందు రాష్ట్ర తరగతులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.రాఆష్ట్ర ఉపాధ్యాక్షులు జూనైద్‌బాషా, నంద్యాల కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర నాయకులు కె.ఆది, రమణ, డివిజన్ నాయకులు జగదీష్, జగన్, అజయ్,శ్యామ్ నాయక్ పాల్గొన్నారు,

## సెమినార్ హల్ లో అన్ని విభాగాల హెచ్వోడీస్ తో సమీక్ష



**కర్నూల్ హాస్పిటల్ ,జూలై 24 , ప్రభాతవార్త :** కర్నూలు వైద్య కళాశాల సెమినార్ హల్ లో వివిధ విభాగాల హెచ్ ఓ డి లు తో ఐవిఆర్‌ఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ఈ హాస్పటల్, పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవడాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవకు సంబంధించి పెంచిన నెల వారి కేసులను వారికి ఇచ్చిన టార్గెట్ లను అధిగమించి వాటికి అనుగుణంగా సేవలను ఇంప్రూవ్ చేసినందుకు వైద్యులను అభినందించినట్లు తెలిపారు. ఒపి మరియు ఐ పి, డిశ్చార్జ్ ఫార్మసీ అన్ని డేటా ఎంట్రీ ప్రాసెస్ ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ మరియు మానిటరింగ్ చేయాలని వారికి ఆదేశించినట్లు తెలిపారు. పేషెంట్ కు సంబంధించిన ఈ హాస్పిటల్ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ ను పటిష్టంగా అమలు చెయ్యాలి అని అన్నారు. క్యాజువలిటీ కి వచ్చే కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించలని సంబంధించిన హెచ్వోడిలకు ఆదేశించారు. క్యాజువల్టికి వచ్చే పేషెంట్లు ఇమ్మీడియట్ గా అడ్మిషన్ అయ్యేవిధంగా చూసుకోని వారికి ఆయా విభాగాలకు షిఫ్ట్ అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఆసుపత్రి సడన్ సర్ప్రైజ్ విజిట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారుఆసుపత్రిలో సెక్యూరిటీ సేవలను మరింత పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు. కేఎంసి ప్రిన్సిపల్, డా.చిట్టి నరసమ్మ మాట్లాడుతూ.. వైద్యులు సమయపాలనలో ఉండి వారి యొక్క ఎఫ్ ఆర్ ఎస్ మరియు ఇన్ మరియు అవుట్ అటెండెన్స్ కంపల్సరిగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ లేని ఎడల వారిను ఆబ్సెంట్ కిందకి వస్తారు అన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్, డా. హరిచరణ్, డా.విజయఆనంద్ బాబు, ఐసి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా.వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హెచ్వోడీస్, డా.శ్రీనివాసులు, డా.లక్ష్మీబాయి, డా.మాధవి శ్యామల, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి ఏడి, మలేశ్వరమ్మ, పాల్గొన్నారు.

## తిమ్మాపురం గ్రామసచివాలయంలో బదిలీలు

**మహానంది, జూలై 24, ప్రభాతవార్తః**



మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తు బదిలీలపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులను గ్రామ పంచాయితీ సెక్రెటరీ భాస్కర్, టిడిపి మాజీ మండల అధ్యక్షులు ఉల్లి మధు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విధులు నిర్వహిస్తు బదిలీపై వెళ్తన వేల్పేర్ అసిస్టెంట్, సర్వేరు రఫీ, అగ్రికల్చర్ అసిస్టెంట్ వుశేన్, ఎఎన్‌ఎం భార్గవి, మహిళా పోలీస్ ఉషారాణిలను ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో వారు చేసిన సేవలు కొనియాడారు. వీరు ఎక్కడ విధులు నిర్వహించినా మంచిపేరు తెచ్చుకోవాలని అకాంక్షించారు. ఎంపీడిఓ మహుబ్ దౌలా, ఈవోఆర్డి నాగేంద్రుడు, ఏవో నాగేశ్వర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ హేమశంకర్, పంచాయితీ సెక్రెటరీ నాగ సంజీవరావు, గ్రామ సచివాలయసిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు ధరఖాస్తు పొడిగింపు

**బనగానపల్లె, జూలై 24, ప్రభాతవార్తః**




బనగానపల్లె ఐసిడిఎస్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులను భర్తీచేసేందుకు ధరఖాస్తులు జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ఈనెల 31వ వరకు పొడిగించినట్లు ఐసిడిఎస్ సిడిపివో తేజశ్వని తెలిపారు. గురువారం సిడిపివో తేజశ్వని గురువారం మాట్లాడుతూ గతంలో ఖాళీ పోస్టులకు ధరఖాస్తులు 01-07-2025 నుండి 10-07-2025 వరకు ఉండగా జిల్లా కలెక్టర్‌అదేశాల మేరకు ధరఖాస్తు గడువును ఈనెల 31 వరక పొడిగించినట్లు తెలిపారు. అదేసమయంలో అవుకు మండలం పిక్కిలిపల్లి తాండ మీని అంగన్‌వాడి కార్యకర్త పోస్టును కలెక్టర్ అదేశాల ప్రకారం రద్దుచేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## దేవస్థానం వైద్యశాలకు ఉచితంగా దాత మందులు అందజేత

**శ్రీశైలంప్రాజెక్టు, జూలై24, ప్రభాతవార్త :**



శ్రీశైలం దేవస్థానంకు గురువారంనాడు రంగారెడ్డి దిల్‌సుఖ్‌నగర్ వాస్తవ్యులు అలాగని సందీప్ గౌడ్ అనుదాత దేవస్థానం వైద్యశాలకు వివిద రకాలైన మందులను విరాళంగా అందజేసారు.ఈ మేరకు తండ్రి కీర్తిశేషులు అలాగని నాగభూషనం గౌడ్ వారి జ్ఞాపకార్థం దేవస్థానం వైద్యశాల అధికారులకుఈ మందులను దాతలు అందజేసారు.వీటి విలువ సమారు రూ.1లక్ష 07వేల వరకు ఉంటుందని దాతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో డాక్టర్లు,సంబంధిత గుమాస్తా సురేంద్రనాద్‌రెడ్డి, అన్నదానం మల్లికార్జున, దేవస్థానం వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**చాగలమర్రి, జూలై 24, ప్రభాతవార్త ః**



రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రహ్మణులకు తక్షణమే స్వయం ప్రతిపత్తి గలిగిన కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని విశ్వబ్రహ్మణ నాయకులు కోరారు. విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరి ఆధ్వర్యంలో జూలై 6న ప్రారంభించిన విశ్వబ్రహ్మణ చైతన్యయాత్ర గురువారం చాగలమర్రి పట్టణానికి చేరుకుంది. వీరికి స్థానిక విశ్వబ్రహ్మణులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా స్థానిక బ్రహ్మంగారి మఠంలో పూజలు నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ విశ్వబ్రహ్మణుల ఐక్యత విశ్వవానికి ఎంతో అవసరం అన్నారు. ఈపాదయాత్ర వల్ల విశ్వబ్రహ్మణుల్లో చైతన్యం మెలకోల్పుతో పాటు వారి సమస్యలను తీసుకెళ్లడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. జనాభా ప్రాతిపదికన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్వబ్రహ్మణులకు అవకాశం కల్పించాలన్నారు. ఈపాదయాత్ర ఈనెల 27న బ్రహ్మంగారి మఠం నందు మహాసభతో ముగుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బాల నరసింహాచారి, శంకరాచారి, రంజిత్ ఆచారి, సతీష్ యాదగిరి, మహేంద్రచారి, బ్రహ్మయ్య, కుమార్, నారాయణ పాల్గొన్నారు.

## మహాగాయత్రి యజ్ఞాన్ని జయప్రదం చేయండి

**వెల్దుర్తి, జూలై24, ప్రభాతవార్త :**



కర్నూలు నగరంలోని శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణ మండపం బళ్లారి రోడ్‌లో 108 కుండలాల గాయత్రి మహా జ్ఞాన యజ్ఞం జరగబోతుందని ఈ యజ్ఞాన్ని జయప్రదం చేయాలని గాయత్రి ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రఘునాథ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి వి.యం.హరిసింహా నాయుడు, పీఠాధిపతి బాలక్రిష్ణస్వామి, ఐరన్‌షాపు రాముఆచారి అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం మాట్లాడుతూ 25,26,27 వతేదీలలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.25న మొదటి శ్రావణ శుక్రవారం మధ్యాహ్నం కర్నూలు చౌరస్తాలోని హనుమాన్ ఆలయం నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయం మీదుగా శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణ మండపం వరకు కళశయాత్ర కొనసాగుతుందన్నారు.26,27 మహాగాయత్రి కుండలి యజ్ఞాన్ని కర్నూలు జిల్లా గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారన్నారు.

## రాతన టిడిపిలో భగ్గుమన్న వర్గపోరు

**తుగ్గలి,జూలై 24,ప్రభాతవార్త:**



తుగ్గలి మండలంలోని రాతన గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకుల మధ్య ఆధిపత్య వర్గపోరు అగ్గిని రాజేసింది. గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాతన గ్రామానికి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ రావడం జరిగింది. అయితే మొదట ఒక వర్గం వారు ఎమ్మెల్యేకు పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మానించారు. అది రుచించలేని మరొక వర్గం నయకులు ఎమ్మెల్యే సమక్షంలోనే ఒక వర్గం వారు మరోక వర్గం వారిపై దుర్భషలాడుతు భాహాభాహికి దిగారు. ఇదంతతా ఎమ్మెల్యే సమక్షంలోనే జరగడంతో ఆయన ఎవరికి ఏమి చెప్పలేక చూస్తు మౌనంగా ఉండిపోయారు. పోలీసులు ఇరువర్గాల వారిని వారించి నచ్చచెప్పడంతో ప్రస్తుతానికి సమస్య సద్దుమణిగింది. దీంతో టిడిపి నాయకులు గంధర గోళ పరిస్థితులలో పడ్డారు.

## ఘనంగా చౌడేశ్వరీమాత జన్మదిన వేడుకలు

**చాగలమర్రి, జూలై 24, ప్రభాతవార్తః**



పట్టణంలోని చిన్నమకాణం కాలనీలో వెలసిన శ్రీచౌడేశ్వరీ మాత జన్మదిన వేడుకలు గురువారం అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు గంగమ్మ ఆలయం నుండి చౌడమ్మమాతకు చీరే సారే ఊరేగింపుగా తీసుకువచ్చారు. జన్మదిన సందర్భంగా చౌడేశ్వరీదేవిని సుంగధ ద్రవ్యాలు వివిధ రకాల పండ్లతో విశేషంగా అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి చౌడేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు బడిగింజల చక్రపాణి, దామోదర్, రఘురాం, ప్రదీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడరాదు

**కొత్తపల్లె, జూలై 24,ప్రభాతవార్తః**



మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గి రైతుకు ఆర్థికభారం అవుతుందని మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలిపారు. ఆమె గురువారం మండల పరిధిలోని నందికుంట గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలానికి ఇప్పటి వరకు 300 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని వాటిని రైతులకు పంపిణీ చేశామన్నారు. గ్రామ సేవా కేంద్రాల ద్వారా రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచుతామన్నారు. అలాగే పంటలకు చీడపీడల తాకిడి అధికమయి పంట నష్టం కలుగుతుందన్నారు. రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులపై మొగ్గుచూపితే భూసారం పెరగడంతో పాటు రైతులకు ఆర్థికంగా లాభం కలుగుతుందని దాని వల్ల పంటల దిగుబడి కూడ పెరుగుతుందన్నారు.

## చెత్త బుట్టలు పంపిణి

**తుగ్గలి, జూలై 24, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రాంపురం గ్రామంలో గురువారం ఎంపిడివో విశ్వమోహన్ తో కలిసి గ్రామ సర్పంచ్ కమల్‌బాషా చెత్తబుట్టలు పంపిణి చేశారు. ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులను ఎంపిడివో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలనే భావనతో ప్రతి ఇంటికి చెత్త బుట్టలను పంపిణి చేయడం జరిగిందన్నారు. చచెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఈ బుట్టల ద్వారా తడిచెత్త పొడిచెత్త వేరు చేసి ఇంటి పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడివో శ్రీహరి, పంచాయితీ కార్యదర్శి శ్రీనువాసులు, గోవిందరాజులు, రామాంజనేయులు, టిడిపి నాయకులు మద్దిలేటి,వెంకట్‌రాముడు, సీనియర్ మేటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నియోజకవర్గంలో వేడికెత్తున్న.. రాజకీయం..!?



: సుపరిపాలన తొలి అడుగు అంటూ కూటమి ప్రభుత్వం
: బాబు షూరిటి మోసం గ్యారెంటీ అంటూ వైసిపి
: ఇద్దరు ప్రజా ప్రతినిధులు ప్రజలోనే ఇరుపార్టీలపై విమర్శలు
: ఎవరి క్యాడర్ వారు కాపాడుకునే విదంగా చాలెంజ్ రాజకీయాలు ప్రారంభం

**ఆత్మకూరు, జూలై24,ప్రభాతవార్త:** 2024 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి, ప్రజా సమస్యల కోసం పాటుపడే ప్రభుత్వం కూటమి ప్రభుత ్వం అని చెప్పవచ్చు. వీటిన్నంటిని ఎదురు దెబ్బ తీసే విదంగా ప్రజలో సంక్షేమ పథకాలపై బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ వెన్ను పోటు దినోత్సవం అంటూ వైసిపి పార్టీ మరో వైపు రాజకీయాలు కొనసాగిస్తుంది. ఈ నేపధ్యంలో శ్రీశైలం నియోజకవర్గంలో వైసిపి, టిడిపి నేతలు తమ క్యాడర్‌ను కాపాడుకునే విదంగా ప్రజలో ఏ పార్టీకి ఆ పార్టీ నాయకులు, విస్తృతంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రచారాలు కొనసాగిస్తున్నారు. మరో వైపు ఇరుపార్టీల ప్రజాప్రతినిధులు చాలెంజ్ రాజకీయాలు కొనసాగిస్తున్నారు. గత నెలరోజుల నుంచి శ్రీశైలం నియోజకవర్గంలో ప్రజా అభివృద్ధి, సంక్షేమంపై ప్రభుత్వం అమలు చేసే పథకాలను వివరించే విదంగా సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధి ప్రజలో నియోజకవర్గ స్థాయిలోని బండిఆత్మకూరు, మహనంది, వెలుగోడు, శ్రీశైలం, సున్నిపెంట, ఆత్మకూరు ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారాలు కొనసాగిస్తున్నారు. వీటికి దీటుగా మోస పూరితమైన పరిపాలన అంటూ ప్రజలను మభ్యపెట్టే విదంగా మాజీ ప్రజాప్రతినిధి వెన్నుపోటు దినోత్సవం, బాబు షూరిటీ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. తాజా పరిస్థితుల దృష్ట్యా ఎవరి రాజకీయాలు వారు చేస్తూ తమ క్యాడర్‌ను కాపాడుకునే విదంగా ముందుకు వెళ్తూన్నారు. మరి కొన్ని గ్రామాలలో రెండు పార్టీల మధ్యలో అసంతృప్తి రాజకీయాలు ఉన్నప్పటికి నేతల మధ్యలో సమన్వయంతో రాజకీయాలు చేయాలనే ఆలోచన ఇద్దరి నేతలో కలిగిఉంది. ఎప్పటికప్పుడు వాటిని పసికట్టే విదంగా తప్పు ఒప్పులను సరిదిద్దుకుంటూ ప్రజలోకి వెళ్తూన్నారు. ఇద్దరి నేతల మధ్య జరుగుతున్న రాజకీయాలు శ్రీశైలం నియోజకవర్గంలో వాడివేడిగా కొనసాగుతుందని చెప్పవచ్చు. ఒకవైపు వైసిపి నేతలు, మరో వైపు కూటమి ప్రభుత్వ పరిపాలన సంక్షేమం అంటూ ప్రజలో విస్తృతంగా అవగాహన కార ్యక్రమాలు చేపడుతున్నారు. విమర్శలపైన నాయకులు, చాలెంజ్ రాజకీయాలు కొనసాగిస్తున్న నేపధ్యంలో ఇరుపార్టీల నేతలో కొందరు ఆ పార్టీలో ఉన్న వారు ఈ పార్టీలోకి వెళ్లేందుకు రహస్యంగా రాజకీయ మంతనాలు కొనసాగిస్తున్నట్లు మరో సమాచారం. అయితే కూటమి ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం పాటుపడుతూ అలుపెరగని నాయకుడుగా ఉంటూ నిరంతరం ప్రజా సేవకోసం ముందుకు వెళ్తూన్న స్థానిక ప్రజాప్రతినిధి తనదైన శైలిలో శ్రీశైలం నియోజకవర్గంలో రాజకీయాలు కొనసాగించడంతో ప్రతిపక్ష పార్టీ వైసిపి నేతలు అభివృద్ధి, సంక్షేమం అడ్డుకునే విదంగా ప్రజలో మభ్యపెట్టే రాజకీయాలను కొనసాగిస్తూ ఏ పార్టీ క్యాడర్ ఆ పార్టీ నేతలు కాపాడుకుంటున్నారు. మరి కొన్ని రోజులో తాజా రాజకీయాలు సంచలనంగా మారే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయమైన సమాచారం.

# యూరియా విషయంలో ఆందోళన వద్దు

: కావలసినంత యూరియా అందుబాటులో ఉంది..జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య



**కర్నూలు, జూలై 24, ప్రభాతవార్త :** జిల్లాలో కావలసినంత యూరియా అందుబాటులో ఉందని, యూరియా విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య తెలిపారు.. జిల్లా ఖరీఫ్ సాధారణ వర్షపాతం 401.1 మి.మీ. కాగా ఈ రోజు వరకు 141.3 మి.మీ వర్షపాతం నమోదైనదన్నారు. ఖరీఫ్ 2025 పంటకాలం యొక్క సాధారణ విస్తీర్ణం 4,22,540 హెక్టార్లన్నారు.. జిల్లాలో ప్రత్తి , వేరుశనగ, కంది, మొక్క జొన్న, వరి, మినుము, ఉల్లి మరియు మిరప మొదలైన ప్రధాన పంటలు సాగు చేయబడుచున్నాయన్నారు.. ఈ రోజు వరకు 219875 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు సాగు చేయడమైనదన్నారు. ఇందులో ప్రధానంగా పత్తి పంట 163792 హెక్టార్లలో సాగు చేయడమైన దన్నారు. ఈనెల 23 నాటికి జిల్లాలో 1930 మె.ట యూరియా లభ్యతలో ఉన్నదన్నారు. ఇందులో ఏ.పి మార్క్ ఫెడ్ వద్ద 491.4 మెట్రిక్ టన్నులు , 399.67 మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాల వద్ద, 984 మెట్రిక్ టన్నులు రిటైలర్స్ దగ్గర, సహకార సంఘాలు మరియు మార్కెటింగ్ సొసైటీ దగ్గర 54.535 మెట్రిక్ టన్నులు అందు బాటులో కలదన్నారు. 2024 25 సంవత్సరమునకు సంబంధించి జులై మాసము వరకు యూరియా 38662 మెట్రిక్ టన్నులు సరఫరా కాగా 17529 మెట్రిక్ టన్నుల వినియోగము జరిగిందన్నారు. 202526 సంవత్సరానికి సంబంధించి ఈరోజు వరకు 18845 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయవలసి ఉండగా ఇప్పటివరకు పూర్వపు నిలువలతో కలుపుకొని 32154 మెట్రిక్ టన్నులు సరఫరా చేయబడినదన్నారు. ఇంకనూ 2187.39 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు సరఫరా కావలసియున్నద న్నారు. రానున్న 45 రోజులలో మిగిలిన యూరియా జిల్లాకు సరఫరా కానున్నదన్నారు. కావున రైతు సోదరులు యూరియా విషయములో ఎటువంటి ఆందోళన చెందవద్దని కోరడమైనద న్నారు.. ఒక హెక్టారు( రెండున్నర ఎకరాలు) పత్తి పంటకు 150 కిలోల నత్రజని అవసరము అనగా 6 బస్తాల యూరియా ఒక హెక్టారు ( రెండున్నర ఎకరాలు) పత్తి పంటకు సరిపోతుంద న్నారు. కావున రైతులు మోతాదుకు మించి యూరియాను వినియోగించిన ఎడల రసం పీల్చు పురుగుల బెడద అధికమవుతుందన్నారు. దీని ప్రభావము పంట దిగుబడిపై పడుతుందన్నారు. అందుచేత సూచిం చిన మోతాదుకు మించి యూరియా వినియోగించవద్దని జాయింట్ కలెక్టర్ రైతు సోదరులకు విజ్ఞప్తి చేశారు..

## ట్రాఫిక్ ఏఎస్ఐ కి ప్రత్యేక ప్రశంస పత్రం



**ఆదోని జులై 24 ప్రభాతవార్త:** ఆదోని లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేస్తూ ట్రాఫిక్కును నియంత్రించడంలో వాహనదారులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించడంలో మంచి నైపుణ్యత ప్రదర్శించిన ఏఎస్ఐ ఆర్ లక్ష్మన్నకు జిల్లా ఎస్పీ ప్రత్యేక వృత్తి నైపుణ్యత ప్రశంస పత్రం అందజేశారు. గురువారం కర్నూల్ లో జరిగిన జిల్లాక్రైమ్ మీటింగ్ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ఆదోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్ లక్ష్మన్న కి వృత్తి నైపుణ్యత ప్రశంసా పత్రాన్ని ఇవ్వడం పై పట్టణ ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా ఎస్పీ చేతులమీదుగా సీఐకు ప్రశంసా పత్రం అందజేత



**మంత్రాలయం, జూలై24, ప్రభాతవార్త;** మంత్రాలయం సీఐ పుల్లెం రామాంజులకు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ చేతులమీదుగా గురువారం ప్రత్యేక ప్రశంసా పత్రం అందుకున్నారు. తుంగ భద్ర నదిలో కొట్టుకుపోతున్న ఓవ్యక్తిని తన చాకచక్యంతో రక్షించినందుకు, మంత్రాలయంలో ట్రాఫిక్ సమస్యను నిరోధిస్తున్నందుకు ఈ ప్రశంసా పత్రం అందుకున్నట్లు సీఐ తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులను అందుకోవాలని పోలీసు సిబ్బంది ఆకాంక్షించారు.

## కానిస్టేబుల్ ప్రతాప్‌కు ఎస్పీ అభినందన



**దేవనకొండ, జూలై24, ప్రభాతవార్త;** దేవనకొండ పోలీస్‌స్టేషన్‌లో కాని స్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ప్రతాప్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ అభినందించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో గురువారం ఆయనకు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. కేసుల్లో పురోగతి, బాధ్యతగా పనిచేయడం పట్ల ప్రశంసా పత్రం అందజేసి ఎస్పీ అభినందించినట్లు కానిస్టేబుల్ ప్రతాప్ తెలిపారు.

## రెండవరోజు సుండిపెంటలో ఇంటింటి ప్రచారం



**శ్రీశైలంప్రాజెక్టు, జులై24, ప్రబాతవార్త** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం, శ్రీశైలం మండలం, సుండ పెంట గ్రామంలో గురువారంనాడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం రెండవరోజు కొనసాగింది. ఈ సందర్బంగా శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్య బుడ్డారాజశేఖర్‌రెడ్డి ఏడాది తొలిఅడుగు కార్యక్రమంను సుండిపెంటలో వైజాక్ క్యాంపు 21వ బూత్ నుండి ఇంటింటికి కలియ తిరుగుతూ ప్రజలకు వివరించారు. ముందుగా ఏమ్మేల్య బుడ్డారాజశేఖర్‌రెడ్డికి కూటమీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. తదుపరి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజల అబిప్రాయం అడిగితెలుసుకు న్నారు. అదే విధంగా ప్రజలకు అమలు జరిగే పథకాల్లో ఏమైన సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల ఇన్‌చార్జ్ వై. యుగందర్‌రెడ్డి, మండల ఆధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ప్రదాన కార్యదర్శి నాగేళ్ల సురేష్, నాయకులు ఉమామహేశ్వరరావు, గాధం మల్లేష్, తదితరులు పాల్గోన్నారు.

## ఈరన్నస్వామివారిని దర్శించుకున్న టీడీపీ ఇన్‌చార్జి



**కౌతాళంరూరల్, జూలై24, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో శ్రావణమాసం ఆరంభం కావడంతో గురువారం మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్బంగా టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ శ్రావణమాస ఉత్సవాలను భక్తులు, అన్నిశాఖల అధికారుల సహకారంతో విజయవంతం చేయాలన్నారు. టీడీపీ యువ నాయకులు రామకృష్ణారెడ్డి, వెంకటపతిరాజు, సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు, రాకేష్‌రెడ్డి, రాజారెడ్డి, గ్రామ నాయకులు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రావిచెట్టు క్రింద.. వైసిపి రాజకీయ జ్ఞానోదయం

: వాలంటరీ వ్యవస్థతోనే ప్రజలకు నాయకులు దూరం
: బాబు షూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమం
: శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి



**ఆత్మకూరు, జూలై24, ప్రభాతవార్త:** గత వైసిపి ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థతోనే ప్రజలకు నాయకులు, కార్యకర్తలు దూరంగా ఉండి ప్రజా సమస్యలు తెలుసుకోలేక పోవడంతోనే ఆపార్టీ ఓటమికి కారణాలు ఉన్నాయని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని గొల్లపేట రావిచెట్టు క్రింద బాబు షూరిటి - మోసం గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వార్డు కౌన్సిలర్లు, నాయ కులు, కార్యకర్తలు, పెద్దఎత్తున్న ఆహ్వానం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ అసెంబ్లీ స్థానాలలో కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరంగా విడదీసి మోసపూరితమైన మాటలను ప్రజలకు చెప్పే విదంగా వైసిపి మాజీ ఎంఎల్ఏ, మంత్రులు ప్రజలో తిరగుతూ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పేర్లు మార్పు చేసుకోని నేటికి అవే కొనసాగిస్తున్నారని, నాయకులకు, కార్యకర్తలను బెదరింపులకు గురి చేస్తే బయపడే ప్రసక్తే లేదని గుర్తు చేశారు. నాయకులు, కార్యకర్తలు ఆదైర్య పడకుండా పార్టీ అభివృద్ధి కోసం పాటుపడే విదంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. రాబోయో రోజులో వైసిపిని గెలుపించుకునే విదంగా కృషి చేయాలన్నారు. శ్రీశైలం నియోజకవర్గం లో ఓటమికి గల కారాణాలు తెలుసుకోని పార్టీని బలోపేతం చేస్తూ మళ్లీ తిరిగి వైసిపి పార్టీని అధికారంలోకి తెచ్చుకున్న విదంగా తప్పుఒప్పులను సరి చేసుకుంటామని తెలిపారు. ప్రజలో వైసిపి పరిపాలన, సంక్షేమ అభివృద్ధి కొనసాగుతుందని సూచించారు. రాజకీయంలో ఎన్నో గెలుపు ఓటమిలను ఎదుర్కొని నేడు ఆత్మకూరు పట్టణంలో రావిచెట్టు నా రాజకీయ భవిష్యత్ జ్ఞానోదయం అయిందని ప్రజలకు తెలియజేశారు. వాలంటరీ వ్యవస్థతోనే మా పార్టీలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు దూరంమై ఓటమి చెందాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భూవనేశ్వరరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు ఎస్ఎస్ సయ్యద్‌మీర్, రాష్ట్ర మైనార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పోరేషన్ డైరెక్టర్ అంజాద్‌అలి, శ్రీశైలం నియోజకవర్గం బిసి సెల్ నాయకులు వరకవి నాగరాజు, రాష్ట్ర మున్సిపాలిటి విభాగం 2వ వార్డు కౌన్సిలర్ మారుబోతుల విజయ్, విద్యార్థి సంఘం అధ్యక్షులు సొంపల్లె ధనుష్, వార్డు కౌన్సిలర్లు రంగస్వామి, సుల్తాన్, సుగునమ్మ, కలిముల్లా, వైసిపి ఎస్సీ నాయకులు ఎబిఎం పాలెం ప్రబుదాసు, పాన్‌బాష, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

# నియోజకవర్గంలోని ఆలయాలకు మహార్ధశ -ఎంఎల్ఏ

- యూరియా పై అసత్య ప్రచారాలు వద్దు



**నందికొట్కూరు, జూలై 24, ప్రభాతవార్త:** నియోజకవ్గంలోని ప్రధాన ఆలయాలకు మహార్ధశ కలుగనున్నదని నియోజకవర్గం ఎంఎల్ఏ గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం స్తానిక మార్కెట్‌యార్డులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు ఇటీవలే పాణ్యం నియోజకవర్గంలో పర్యటనకు వచ్చిన దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డికి దేవాలయాల సమస్యలను తెలుపగా ఆయన స్పంధించి మహాపుణ్య క్షేత్రమైన శ్రీ కొలనుభారతిదేవి అమ్మవారి ఆలయం వద్ద మౌళిక సదుపాయాలు, మండపం ఏర్పాటుకు రూ.96లక్షలు, పాములపాడు మండలం మద్దూరు గ్రామంలో వీరభద్రస్వామి గుడికి రూ.56 లక్షలు, మా సొంత గ్రామమైన అల్లూరులో శ్రీరామాంజనేయస్వామి గుడి నిర్మించేందుకు రూ.36 లక్షలు కేటాయించారని ఆయన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత అర్చకులకు వేతనాలు, దూపదీప నైవేద్యాలకు నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. దేవుడి దయవలన వర్షాలు సకాలంలో కురుస్తున్నాయని, నియోజకవర్గంలో రైతులకు కావలసిన యూరియా, డిఏపి సిద్దంగా ఉందని కొంత మంది కావాలనే ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని నమ్మవద్దన్నారు. రైతులు కూడా యూరియా దొరకదని అవసరానికి మించి కొనుగోలు చేసి నిల్వ ఉంచుతున్నారని దీంతో కొంత మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని అలా కాకుండా అవసరమైన మేరకు కొనుగోలు చేయాలని ఆయన రైతులకు సూచించారు. పట్టణంలోని ఎన్.టి.ఆర్.జలాశయంలో భూమి కబ్జాలకు పాల్పడుతున్నారని అని వచ్చిన పుకార్లపై ఆయన స్పంధిస్తు టిడిపి నాయకులు ఎవరు అలాంటి కబ్జాలకు పాల్పడ లేదని, అది దేవదాయశాఖ పరిధిలో ఉందని వారే చూసుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుండి మహిళలకు.. ఉచిత బస్సు సౌకర్యం

: ఫ్రీ బస్సులో జీరో ఫేర్ టిక్కెట్
: ఉచితబస్సు ప్రయాణం కోసం ఎలక్ట్రీక్ బస్సుల కొనుగోలు
: విధి విదానాలు ఖరారు






**నంద్యాల, జులై 24, ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్రంలో 2024 ఎన్నికల సమయంలో తెలుగు దేశం పార్టీ ఇచ్చిన సూపర్ సిక్సు పథకాలు అమలులో బాగంగా వచ్చే నెల 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఎపి క్యాబినెట్‌లో కూడా దీనికి సంబందించిన విదానాలను ఖరారు కోసం కసరత్తు చేస్తున్నారు. ఎలా ఎక్కడి నుండి ఒక్కడకు ఎవరికి ఎంత దూరము అనే దీనిపై గురువారము నిర్వహించిన క్యాబినెట్ సమావేశముల దీనిపై సుదీర్గ చర్చ నిర్వహించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగ ఉచిత బస్సు సౌకర్యంలో ఎవరికి జీరో ఫేర్ టిక్కెట్ అనే అంశముపై మంతనాలు చేశారు. గతంలో కర్ణాటక, తెలంగాణాలో మాదిరిగా కాకుండా వారి కోసన ప్రత్యేకమంగా బస్సులను కూడా ఏర్పాటు చేయాలని తలంపులో ఉన్నట్లు సమాచారము అరెండు రాష్ట్రంలో ఈ పథకము అమలు చేయడముతో ఎన్నో సమస్యలు, విమర్శలు ఎదుర్కొంటున్నారు. అలా కాకుండా ఎంతో పగడ్బందీగా చేయాలనే అలోచనలు చేస్తున్నామని అందులో పాల్గొన్న మంత్రి ఒకరు ప్రభాతవార్త ప్రతినిదికి చెప్పారు. కూటిమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పించనులు రూ 4000లు ఇవ్వడము అలాగే రైతుల పాస్ పుస్తకాలపై నాటి ముఖ్యమంత్రి పోటో రద్దు చేయడము అలగే రైతు పోలాల్లో ఉన్న నెంబరు రాళ్లను తొలగించడము ఉచిత గ్యాస్ అందించామని చెప్పారు. అలాగే త్వరలో అన్నదాత సుఖీభవా అనే పథకము ద్వారా రైతుల ఖాతల్లోకి నగదు జమ చేస్తున్నామని చెప్పారు. అందులో బాగంగా ఉచిత బస్సు ప్రయానమును అగస్టు 15న లాంచనంగా ప్రారంబిస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయానము నకు పేరును కూడా ఖరారు చేశారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణముగా నామరణము చేశారు. అలాగే అగస్టు 15న దీనికి లాంచనంగా ప్రారంబించాలని తేదీని కూడా ఖరారు చేశామని అ మంత్రి చెప్పారు. ముఖ్యంగా దీనిపైఖర్చు తెలిసేందుకు జీరో ఫేర్ టిక్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న మహిళలు అందరూను లబ్దిదారులుగా గుర్తించారు. దీనికి వల్ల మహాళలకు ఎంతో ప్రయోజనముకలుగ నుంది. అర్టిసిపై అర్థిక బారము పడకుండా దానికి ఇతర అదాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈ పథకము వల్ల మహిళలకు ఎంత డబ్బులు అదాయ అయ్యాయో స్పష్టంగా ప్రజలకు తెలిసేలా టిక్కెట్ చూపించాలని సూచించారు. ఇలా చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక స్టాఫ్ట్‌వేర్ అబివృద్ధి చేయాలని అర్టిసి అదికారులు మంత్రి మండలికిసూచించారని చెప్పు కొచ్చారు. దీని వల్ల అర్టిపై ప్రభావము పడకుండా నూతన మార్గదర్శాకాలతో అర్టిసిపై బారము తగ్గించేందుకు ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేస్తున్నారు. అదునీకరణను దృష్టితో పెట్టుకుని వీటిని ప్రత్యేకంగా కొనుగోలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. త్వరలో రాష్ట్రంలోకి ఎలక్ట్రిక్ బస్సులుమాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణియించారు. ప్రస్తుతము ఉన్న డీజలన బస్సులను ఎలక్రిక్ బస్సులుగా మార్చే ప్రణాళిక చేస్తున్నారు. ఇక నుండి అన్ని అర్టిసి డిపోలో చార్జింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇలాంటి మార్గాలన్ని అర్టిసి దృడంగా ఉంచుతాయనే తలంపుతో ఉన్నారు. ఉచిత బస్సు ప్రయాణము వల్ల రోజూ అఫీసు, స్కూలు అసుపత్రులు మార్కెట్‌లకు వెల్లెమహిళలకు పెద్దఎత్తున డబ్బులు అదా జరగుతుంది. మహిళల సురక్షత ప్రయాణానికి ఇద మెరుగైన మార్గంగాగుర్తించారు. అగస్టు 15 నాటికి పథకములో అమలులో సమగ్ర పర్యవేక్షణ మరియు ఫీడ్ బ్యాక్ మెకానిజం కూడా ఏర్పాటు అవుతుందని ప్రభుత్వం బాదవిస్తుందని చెప్పుకోచ్చారు. ముఖ్యంగా సంపూర్ణంగా ప్రభుత్వం వ్యముతోనే ఉచిత ప్రయాణము అవుతుంది. ఈ పథకము దేశంలోనే అరుదైన ఉదాహరణగా ఉండాలని అలోచనలు చేశారు మొత్తం మీద అగస్టు 15న అందరూ మహిళలు ఉచిత అర్టిసి ప్రయాణమునకు మార్గంక్లియర్ అయిందని చెప్పాలి. దీనితో మహిళల్లో అనందనము పెల్లుబిగుస్తుంది. 14 నెలల కాలంలో చేస్తామన్న పథకానలు అన్నింటిని ఒక్కోక్కటిగా అమలు చేస్తు విమర్శలకు చెక్ పెడుతున్నారు. అన్నక్యాటిన్, అన్నదాత సుఖీభవా ఉచిత బస్సు సౌకర్యము, రూ 4000పించనులు పోలవరము నిర్మాణము, బనకచెర్ల నిర్మాణము ఇలా అన్నింటిని ప్రాదాన్యతప్రకారము ప్రభుత్వం అమలు చేస్తుంది.

## స్థాయి సంఘ సభ్యుల ఎన్నికకు 7 నామినేషన్లు



**కర్నూలు జూలై 24, ప్రభాతవార్త :** గురువారం కర్నూలు నగరపాలక సంస్థ స్థాయి సంఘ ఎన్నికకు చివరి రోజు గురువారం 7 మంది కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. నగరపాలక కార్యాలయంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణకు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. కాగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. శుక్రవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరగనుంది. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సినియర్ అసిస్టెంట్ జిఎం శ్రీకాంత్ పాల్గొన్నారు. నామినేషన్లు వేసిన అభ్యర్థులు:1. ఇ.నారయణ రెడ్డి 28వ వార్డు కార్పొరేటర్ 2. వై.వెంకటేశ్వర్లు 34వ వార్డు కార్పొరేటర్ 3. సి.హెచ్. సాంబశివరావు 39వ వార్డు కార్పొరేటర్ 4. కురుబ మునెమ్మ 43వ వార్డు కార్పొరేటర్ 5. షేక్ అహ్మద్ 50వ వార్డు కార్పొరేటర్ 6. దండు లక్ష్మికాంత రెడ్డి 26వ వార్డు కార్పొరేటర్ 7. పి.షాషావలి 1వ వార్డు కార్పొరేటర్

## పట్టుబడిన మద్యం ధ్వంసం..

- అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం
- ఏఈఎస్ రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐ సైదుల్



**ఆదోనిటౌన్, జూలై24, ప్రభాతవార్త;** అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామని ఏఈఎస్ రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సీఐ సైదుల్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆదోని పట్టణంలోని ఇస్వీ రోడ్డులోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన కర్ణాటక మద్యం, నాటుసారాను జేసీబీతో ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని ఎక్సైజ్ పరిధిలోని కర్ణాటక నుంచి అక్రమంగా ఆంధ్రలోకి తీసుకొస్తున్న కర్ణాటక మద్యంకు సంబంధించి 94 కేసులకు గానూ 2055 లీటర్ల కర్ణాటక మద్యంతో పాటు 17 కేసుల్లో 177 లీటర్ల నాటుసారాను జేసీబీతో ధ్వంసం చేయించినట్లు చెప్పారు. వాటి విలువ దాదాపు రూ.12 లక్షలకు పైగానే ఉంటుందన్నారు. కర్ణాటక మద్యం తరలించినా, నాటుసారా విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారిపై మడుగు.. వేసేదేలా అడుగు..!



**కొత్తపల్లె, జూలై 24, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండల పరిదిలోని ఎదురుపాడు గ్రామంలో ఎస్సీ కాలనీ వర్షపు నీరు అగి మడుగులా మారుతున్నాయి. దాంతో రాకపోకలు సాగించేందుకు కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికి రహదారిపై నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతున్నాయని పక్క గృహాల వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రహదారిపై నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## మాళమల్లేశ్వరస్వామి సన్నిధిలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి

- పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న టీడీపీ ఇన్‌చార్జి

**ఆలూరు, జూలై24, ప్రభాతవార్త;** ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బి.వీరభద్రగౌడ్ గురువారం అమావాస్య సందర్భంగా దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ మాళమల్లేశ్వరస్వామి ఆశీస్సులు కలగాలని, అన్నివర్గాల ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలన్నారు. కూటమి ప్రభుత్వం యేడాది పాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకుందన్నారు. ప్రతియేటా విజయదశమి రోజున బన్ని ఉత్సవం దేవరగట్టులో ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతుందన్నారు. ఈసారి కూడా బన్ని ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరికీ శ్రావణమాస శుభాకాంక్షలు తెలియజేశారు. ఈయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

